






# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 23 జూలై 2025


## అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కలెక్టర్లు కీలకం

### : కలెక్టర్లతో వీ.సీలో మంత్రులు స్పష్టీకరణ





మిగతా 4లో

## "ప్రతి కేసు త్వరితగతిన పూర్తి చేయాలి"

### - నేరాలపై మెరుపు దర్యాప్తు చేయాలని ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశం







మిగతా 4లో

## మంజూరైన రేషన్ కార్డు ప్రొసీడింగ్‌లను అందజేత

### : రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన,శిక్షణ,గనుల శాఖా మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి

- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు
- ఈ నెల నుండే సన్న బియ్యం
- నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలి
- ప్రజల అవసరాన్ని బట్టి పంపిణీ జరుగుతుంది
- లబ్ది దారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి
- ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు
- నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాము
- రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల నూతన రేషన్ కార్డులు





మిగతా 8లో

## కొండపోచమ్మ జలాశయంలో మునిగి వ్యక్తి మృతి





మిగతా 8లో

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు తీరని అన్యాయం

**– పెద్ద శంకరంపేటలో ప్రధాన రహదారిపై బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ధర్నా... పాల్గొన్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేటలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై వి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అన్ని విధాలుగా మోసం చేస్తున్నారని విమర్శించారు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్ని విధాలుగా మోసం చేస్తున్నారన్నారు.. ఎన్నికల సమయంలో రైతుబంధు 15వేల రూపాయలు ఇస్తామని చెప్పినప్పటికీ రైతులకు రైతుబంధు ఇవ్వడంలేదని విమర్శించారు... ఇప్పటివరకు టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బీమా 73 వేల కోట్ల రూపాయలు ఇచ్చిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటలు నాణ్యమైన కరెంటు అందించడం జరిగిందన్నారు.. కరోనా సమయం లో సైతం రైతులకు రెండుసార్లు పంటకు రైతుబంధు అందించిన ఘనత కేసిఆర్ దక్కుతుందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో మాత్రమే రైతుబంధు వేసిందన్నారు.. రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరగలేదని ఎంతోమంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.. నారాయణఖేడ్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ పథకాన్ని ముందుకు తీసుకువెళ్లడం లేదని విమర్శించారు.. మహిళలకు వృద్ధులకు విద్యార్థులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. మండల బి ఆర్ ఎస్ నాయకులు మాణిక్ రెడ్డి సురేష్ గౌడ్. కన్నయ్య గారి రమేష్. బూత్కూరు సుభాష్ యాదుల్. శంకరయ్య కొనం అంజయ్య శంకర్ గౌడ్.. బోండ్ల దత్తు గజవాడ నరసింహులు తదితరులు ఉన్నారు

# అనంతసాగర్ ఎంపీటీసీకి సైలెంట్ వార్

**– టీఆర్ఎస్ నేతల మధ్య టికెట్ రేసు – రియల్ ఎస్టేట్ లాభాలతో ఎన్నికల బాటలోకి నేతలు – రిజర్వేషన్ అనుకూలిస్తే టికెట్ నాది అంటున్న నలుగురు ఆశావాహులు – కొత్తవారికి ఛాన్స్ ఇస్తే ఊరుకునేది లేదని హెచ్చరికలు**







కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ ఎంపీటీసీ స్థానం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హాట్‌స్పాట్‌గా మారుతోంది. బి ఆర్ఎస్ చెందిన కిరణ్. రఘునాథ్ రెడ్డి. భూపాల్ గౌడ్. వహీద్. నలుగురు నేతలు ఈ సీటు కోసం సైలెంట్‌గా లాబీయింగ్ ప్రారంభించారు. రిజర్వేషన్ అనుకూలిస్తే పోటీ చేస్తామంటూన్న నేతలు రియల్ ఎస్టేట్ లాభాలు, రాజకీయ భవిష్యత్తుపై పెరుగుతున్న ఆశలతో ఈ సీటు కీలకంగా మారింది. టికెట్ కొత్తవారికి కేటాయిస్తే ఊరుకునేది లేదంటూ వర్గీయ నేతలు స్పష్టమైన సంకేతాలు పంపిస్తున్నారు. ఈ ఇంటర్నల్ రేసు ఇంకా వేడెక్కే అవకాశం ఉంది.

# ఆధునిక సాంకేతికతతో రైతుల అభివృద్ధి ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ

రామాయంపేట మేజర్ న్యూస్ : వ్యవసాయ రంగంలో వస్తున్నటువంటి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే రైతుల యొక్క పెట్టుబడి ఖర్చులు తగ్గి పంటలలో దిగుబడి పెరిగి వారి నికర ఆదాయం పెరిగే అవకాశం ఉందని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు మంగళవారం రామయంపేట మండలం శివాయపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ బాదే చంద్రం తో కలిసి డ్రోన్ ద్వారా వరి పంటలో నానో యూరియా పిచికారిపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ప్రథమంగా ఇఫ్కో సంస్థ సహాయంతో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో అతి తక్కువ ధరలో రైతులకు డ్రోన్ ద్వారా వివిధ రకాల ఎరువులను పురుగుమందులను తెగుళ్ల మందులను పిచికారి చేసే సౌలభ్యాన్ని అందించడం జరిగిందని ఈ సేవలను రైతులు వినియోగించుకోవాలని ముఖ్యంగా వ్యవసాయ రంగంలోని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైనటువంటి ఈ డ్రోన్ ద్వారా వివిధ రకాల పురుగుమందులను తెగులను పిచికారి చేయడం ద్వారా రైతులకు తక్కువ సమయంలో తక్కువ శ్రమతో నియమిత మోతాదులో పురుగుమందులను వాడి మంచి ఫలితాలను సాధించవచ్చని రైతులు పిచికారీ చేసేటప్పుడు పురుగుమందులు తెగుళ్ళ మందులు వారి శరీర



భాగాలపై పడి దీర్ఘ కాలికమైనటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని డ్రోన్ ద్వారా పిచికారి చేసినప్పుడు ఇలాంటి సమస్య ఉండదని, చాలా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో గల పంటలకు అతి తక్కువ సమయంలో అతి సులభంగా పిచికారి చేసుకోవచ్చని తెలిపారు ఈ సందర్భంగా ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ మాట్లాడుతూ అతి తక్కువ ధరలో డ్రోన్ సేవలను అందిస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రవీణ్ పిఏసిఎస్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి తో పాటుగా రైతులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదల పాలిటి వరం



కొల్చారం మేజర్ న్యూస్:మెదక్ జిల్లా కొల్చారం మండలం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తు పేదలకు అండగా నిలిచే కార్యక్రమం ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందినటువంటి అంకమ్మ శేఖర్ కు 35,000 వేల రూపాయలు, పెద్దన్నగల్ల రఘుపతి గౌడ్ కు 60, 000 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగోని శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి చందాపురం మధుసూదన్ రెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్ మంద నాగయ్య, వడ్ల లక్ష్మీపతి, నాగం రమేష్, మోర శేఖర్, అంకమ్మ నర్సింలు, తాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి కోసమే పట్టు సర్వే



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: పట్టు రైతుల అభివృద్ధి కోరకు సెంట్రల్ సిల్క్ బోర్డ్ ఆదేశాలతో అధికారులు బేస్ లైన్ సర్వే చేశారు.మంగళవారం నారాయణరావుపేట మండలంలోని గోపులాపూర్, జక్కాపూర్ గ్రామాల్లో సెంట్రల్ సిల్క్ బోర్డు శాస్త్రవేత్తలు వినోద్ కుమార్, రాఘవేంద్ర, పట్టు పరిశ్రమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పట్టు పరిశ్రమ జిల్లా అధికారి రేణు శర్మలు పర్యటించి పట్టు రైతుల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేస్ లైన్ సర్వేకు సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి జిల్లాలు ఎంపికయినట్టు తెలిపారు. పట్టు రైతులు ఇంకా ఆర్థికంగా నిలుదొక్కుకునేందుకు టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలి.. ఆధునికతను ఎలా అందిపుచ్చుకోవాలి.. పట్టు సాగులో ఎలాంటి మెలకువలు తీసుకోవాలనేదానిపై రైతులతో చర్చించారు. సాగులోకి కొత్త రైతులను ఎలా ప్రోత్సహించాలి తదితర విషయాలపై మాట్లాడారు. అనంతరం పట్టు తోటల సాగు, షెడ్లలో పట్టుపురుగుల పెంపకం విధానాన్ని పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షుడు పెద్దోళ్ల ఐలయ్య, పిల్లి శ్రీనివాస్, బి.నర్సింలు, ఎల్లయ్య, మహేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ సహాయనిధి పేదల పాలిటి వరం



కొల్చారం మేజర్ న్యూస్ .. మెదక్ జిల్లా కొల్చారం మండలంలో సీఎంఆర్ ఎఫ్ నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సహకారం తో పైతర గ్రామానికి చెందిన కొండ మొగుళ్ళమ్మ కు సిఎంఆర్ఎఫ్ చెక్కు అరవై వేల రూపాయలు(60000) మరియు పైతర గ్రామానికి చెందిన ఆకుల సుమిత్ర పద్నాలుగు వేల ఐదు వందల రూపాయల(14500) చెక్కును అందించిన రవితేజ రెడ్డి పైతర గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్యకర్తల సమక్షంలో అందజేయడం జరిగింది.

# విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే బంద్‌ను విజయవంతం చేయండి

**– విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే బంద్ ను విజయవంతం చేయండి**

విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 23 తేదీన ఎ ఐ ఎస్ ఎఫ్ మరియు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే బంద్‌ను విజయవంతం చేయండి :ఎ ఐ ఎస్ ఎఫ్ చేర్యాల మండల సమితి చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏఐఎస్ఎఫ్ మరియు వివిధ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే బంద్ ను విజయవంతం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎ ఐ ఎస్ ఎఫ్ చేర్యాల మండల కార్యదర్శి ఎస్కే యాసిన్ పిలుపునిచ్చారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బంద్.డిమాండ్స్.విద్యాశాఖ మంత్రిని నియమించాలి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకొని రావాలి.ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డిఈఓ మరియు లెక్చరర్స్ ప్రిన్సిపాల్ పోస్టులు భర్తీ చేయాలి అద్దె భవనాలలో నడుస్తున్న గురుకుల హాస్టల్స్ భవనాలను సొంత భవనాలు నిర్మించాలని. నూతన జాతీయ విద్యా విధానం ఎన్ పి ఈ శ్రీ 20-20 రద్దుచేసి తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలో అమలు చేయకుండా తీర్మానం చేయాయాలి.పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లో వెంటనే విడుదల చేయాలి. పెండింగ్ కాస్మోటిక్ చార్జీలో విడుదల చేయాలి.బడ్జెట్&చిన్న ప్రైవేట్ విద్యా సంస్థలకు ప్రభుత్వం ఆర్థికసహకారం అందించాలి.



# "సరిలేరు నీకెవ్వరు... నిజమైన ఆపద్బాంధవుడు అనంత్ రెడ్డి!"

**- "ఒక్క గుంతపల్లికే కాదు... ప్రతి గ్రామానికీ అనంత్ రెడ్డి లాంటి నాయకుడు కావాలి"**

**- "సేవే లక్ష్యంగా పదేళ్లుగా ప్రజల నడకలో అనంత్ రెడ్డి!"**

**- రైతులకు ఎరువులు, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పదేళ్లుగా క్షేత్రస్థాయిలో సేవలు - పేదవాడి మనస్సు గెలుచుకున్న నాయకుడు**

కొండాపూర్ మేజర్ న్యూస్ : సరిలేరు నీకెవ్వరు అన్నట్టు... అవసరమైన ప్రతి చోట, అవసరమైన సమయంలో, అవసరమైన వ్యక్తిగా కనిపించే నాయకుడు అనంత్ రెడ్డి. తన సొంత గ్రామమైన గుంతపల్లిలో పదేళ్ల క్రితం ప్రారంభమైన సేవా కార్యక్రమాలు ఈరోజు మండలమంతా మార్గదర్శనంగా నిలుస్తున్నాయి. వృద్ధులకు ఆసరా చేతి కర్రలు కరోనా సమయంలో కూరగాయలు కోళ్లు పంపిణీ అనారోగ్యానికి ఆసుపత్రుల్లో సహాయం, మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం వంటి ఎన్నో కార్యక్రమాలు విధ్యార్థులకు ఉచిత సైకిళ్లు, ఆటో డ్రైవర్లకు నిత్యవసరాల పంపిణీ, రైతులకు ఉచిత ఎరువులు, మృతుల






కుటుంబాలకు" సాయం, మహిళలకు చీరలు పంపిణీ... ఇలా ప్రతి రంగంలో, ప్రతి వర్గానికీ ఆయన చేయూత అందిస్తున్నారు. అంతేకాదు... పసిపాప పుట్టినప్పుడు మొదలు, వృద్ధుల వరకు సహాయం, ఆలయం నిర్మాణానికి సహాయం, ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం వంటి అనేక అంశాల్లో ఈ నాయకుడు ప్రజలకు దగ్గరగా నిలుస్తున్నారు. "ఇలాంటి నాయకుడు ఒక్క





గుంతపల్లిలో కాక, ప్రతి గ్రామానికీ కావాలి" అనే మాటలు ప్రస్తుతం మండలంలో వినిపిస్తున్నాయి. మరింత ఉన్నత స్థాయికి ఎదిగి మరెంతో మందికి ఆదర్శంగా నిలవాలని కొండాపూర్ మండల ప్రజలు ఆశిస్తున్నారు.

# గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఊరేగింపు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఊరేగింపు మహోత్సవంగా సాగింది. భక్తి, ఉత్సాహాల నడుమ వందలాది భక్తులు పాల్గొన్న ఈ వేడుకలో పలహారం బండి ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కుమారుడు చింత సాయినాథ్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు వీరికి శాలువాలతో సన్మానించారు. బోనాల ఊరేగింపులో రాకేష్ బోనం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పునకాలు, డప్పుల దరువులు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల ప్రదర్శనలు, వివిధ విషదరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు నాగరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలను నిర్మిస్తాం
# ప్రజా సమస్యల పరిష్కారం కై నిరంతరం పోరాటాలు చేస్తుంది ఎర్రజెండా

**- రైతుల నుండి బలవంతంగా భూములను తీసుకోవద్దు**

**- సిపిఎం పార్టీ సంగారెడ్డి జిల్లా కార్య వర్గ సభ్యులు మాణిక్యం నర్సింలు డిమాండ్**



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలోని సిపిఎం పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశంలో మాట్లాడుతూ ఈ మండలంలో సన్న చిన్న కారు రైతులు భూములు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు
అట్టి భూములను గత ప్రభుత్వం తీసుకొని రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేసింది అలాగే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా భూములను రైతుల నుండి తీసుకొని బడా పెట్టుబడిదారులకు అప్పచెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు అలాంటి ప్రయత్నాలు వెంటనే ప్రభుత్వాలు విరమించుకోవాలి ఒకవేళ భూములే గనుక తీసుకోవాల్సి వస్తే 2013 చట్ట ప్రకారం రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అలాగే ఈ మండలంలో అలియాబాద్ తొగర్ పల్లి. మాందాపూర్ముని దేవునిపల్లి. గ్రామాలలో భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదు అన్నారు . గంగారం గ్రామంలో గత ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ చేసి పొజిషన్ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లను మంజూరూ చేసి ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకోవడం కోసం ప్రభుత్వము ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు గ్రామపంచాయతీ కార్మికులకు 26000 . యూనిఫామ్ బ్లౌజులు సబ్బులు సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజయ్య మండల కమిటీ సభ్యులు బాబురావు ప్రవీణ్ ఆసిఫ్ అలీ సభ్యులు గంగమ్మ వెంకన్న సంజీవులు కిషన్ రత్నయ్య గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

మునిపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ చెక్కులను మంగళవారం మునిపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్ లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని అన్నారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపీడీఓ హరినందన్ రావు, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు బుర్కల పాండు, రాయికోడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమరేశ్వర్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్, సంగన్న తదితరులు పాల్గొన్నారు.

# అటల్ టింకేరింగ్ ల్యాబ్ శిక్షణ కార్యక్రమం : ఎంఈఓ దశరథ్

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ పాఠశాలల భాగస్వామ్యంతో పీఎం అటల్ టింకేరింగ్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ శిక్షణలో సదాశివపేట మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల, చేర్యాల, సదాశివపేట బాలికల పాఠశాల, గురుకుల పాఠశాల కొండాపూర్, మైనార్టీ పాఠశాల కమిటీ సిరిపురం పాఠశాలలు పాల్గొన్నాయి. ప్రతి పాఠశాల నుండి ముగ్గురు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, ఇద్దరు గణిత ఉపాధ్యాయులు, ఒకరు చొప్పున పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు శిక్షణ కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆర్పీలుగా ఉన్న పవన్, శివారెడ్డి. మండల విద్యాధికారి దశరథ్ మాట్లాడుతూ, "ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు నూతన పద్ధతులు నేర్చుకొని విద్యార్థులకు మెరుగైన బోధన అందించగలరు. పీఎం శ్రీ పాఠశాలకు ప్రభుత్వం ద్వారా రూ. 10 లక్షల విలువైన శిక్షణ పరికరాలు సమకూర్చడం విశేషం" అని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం అందించడమే కాక, విద్యార్థులకు కూడా సైన్స్ ప్రాజెక్టులు, మోడల్స్ రూపకల్పనలో నూతన ఆవిష్కరణలకు దోహదం చేస్తుందని వారు తెలిపారు.

# మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



బెజ్జంకి,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ మాజీ ఎంపీ,రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్,కనగండ్ల తిరుపతి,రాజమహేందర్ రెడ్డి,అన్నాడి సత్యనారాయణ,జెల్లా ఐలయ్య,ముక్కీస తిరుపతిరెడ్డి,బండి రమేష్,గుబిరే మల్లేశం,వంగల నరేష్,బిగుల్ల సుదర్శన్,మోహన్,కల్లూరి రమేష్, ఐలేని నర్సింహారెడ్డి,లింగాల బాబు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుని కుటుంబానికి సహాయం




చేర్యాల మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వీరన్న పేట గ్రామానికి చెందిన బొందుగుల చంద్రశేఖర్ గౌడ్ S/0 మల్లయ్య , వయస్సు 30 సంవత్సరాలు కల్లు గీత వృతి. తన రోజు వారి వృత్తిలో భాగంగా గత సంవత్సరం మే నెల లో తాడిచెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలుజారి కింద పడడం జరిగింది. కింద పడడం వలన అతని నడుం భాగం కాళ్లు వెన్నుపూస విరగడం జరిగింది. దానితో నడుం కింది భాగం ఏ మాత్రం స్పర్శ లేకుండా అచేతనంగా కదలలేని స్థితిలో ఉంటున్నాడు, పేదరికంలో ఉన్నారని వీరికి సంబంధించిన వివరాలు సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ జనగామ జిల్లా కె జి కె ఎస్ కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య ద్వారా తెలుసుకున్న. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులు వెంటనే వారి కుటుంబానికి రూ.20 వేల విలువగల కుట్టుమిషన్ ని అందజేశారు. ఈరోజు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా KANA స్థానిక ప్రతినిదులు నాతి గణేష్ , బాల్నే రామచంద్రుడు గారి సహకారంతో బాల్నే వెంకట మల్లయ్య బండకింది అరుణ్ లు శేఖర్ కుటుంబ సభ్యులకు అందజేశారు,సహాయం చేయడానికి ముందుకి వచ్చిన KANA సంస్థని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ,మరియు జనగామ జిల్లా కమిటీల తరఫున ప్రతినిధులకు మరియు కల్లు గీత కార్మిక సంఘం వీరన్న పేట గ్రామ కమిటి తరపున కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్. కెజికేఏస్ కొమురవెల్లి మండల అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కెజికెఎస్ చేర్యాల పట్టణ కార్యదర్శి పచ్చిమడ్ల రాములు, ఉపాధ్యక్షులు నేరేళ్ల నరేష్,కేజికేఎస్ చేర్యాల మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎలికట్టే రాము,కోకన్వీనర్ బూడిద చెందు,వీరన్నపేట టిఎఫ్ టీ అధ్యక్షులు ఏలికట్టె నాగేష్, గ్రామ నాయకులు కిసరి నర్సింలు,బొందుగులరాజు, శ్రీనివాస్, ఆరేళ్లఅంజయ్య, లక్ష్మణ్, సత్యనారాయణ,శ్రీనివాస్,రాములు,మల్లయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కలెక్టర్ల కీలకం

## వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రుల స్పష్టీకరణ



సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలలో జిల్లా కలెక్టర్ల పాత్ర అత్యంత కీలకమని రాష్ట్ర మంత్రులు స్పష్టం చేశారు. పథకాలు లక్ష్యిత వర్గాలకు చేరాల్సినదిగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల కార్యదర్శులు, అధికారులతో కలిసి పథకాల పురోగతిని సమీక్షించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య వర్చువల్‌గా పాల్గొన్నారు.

**పరిశీలించిన అంశాలు:** ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు
హాస్టళ్లలో ఆహార నాణ్యత, మౌలిక వసతుల ఏర్పాటు
వనమహోత్సవం – మొక్కలు నాటే కార్యక్రమాలు
మహాలక్ష్మి పథకం – ఉచిత బస్సు ప్రయాణాలు

**మంత్రుల సూచనలు:** పథకాల అమలు నిబద్ధతతో కొనసాగించాలి.
**-హాస్టళ్లలో ప్రతి వారం తనిఖీలు,**
**-వారంలో ఒక్కరోజు అధికారులు బస చేయాలి.**
**- పెంచిన డైట్ ఛార్జీల మేరకు నాణ్యమైన భోజన వసతులు కల్పించాలి.**
**- ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలిబీ లబ్ధిదారులకు ఉచితంగా అందించాలి.**
**-భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.**
**- వనమహోత్సవంలో విస్తృతంగా మొక్కలు నాటాలి**
**విశేషం:** మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 200 కోట్లు మంది మహిళలు



ఉచిత బస్సు ప్రయాణం చేశారు. 97 బస్సు డిపోలు,321 బస్‌స్టేషన్లలో మహాలక్ష్మి వేడుకలు నిర్వహించనున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్డీఓ జ్యోతి, గృహనిర్మాణ శాఖ పీడీ చలపతిరావు, జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పలహారం బండి ఊరేగింపులో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సందడి

కంది మేజర్ న్యూస్ : ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని కంది మండలంలోని ఇంద్రకరణ్ గ్రామంలో బోనాలు మరియు పలహారం బండి ఊరేగింపు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడింది. గ్రామంలోని పలు వీధుల్లో ఊరేగింపు ఊహించని ఉత్సాహంతో సాగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ఉత్సవంలో పాల్గొన్నారు. యువతతో కలిసి మేళతాళాల మధ్య సందడి చేస్తూ, ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు.

వందలాది భక్తుల మద్దతుతో సాగిన ఈ ఊరేగింపు కన్నుల పండువగా మారింది. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పునకాలు, డప్పుల దరువులు, కళాకారుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ విషదరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఉత్సవం సందర్భంగా నిర్వాహకులు చింత ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ



గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, చింత సాయినాథ్, ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మహిపాల్, వికాస్, ఆంజనేయులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఇది భక్తి, భరతం, భవ్యతకు చక్కటి ఉదాహరణగా నిలిచిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం

## జూలై 29 నా పటాన్ చేరు లో పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చేరు మేజర్ న్యూస్ : ఆహార భద్రత కార్డులను అర్హులైన లబ్ధిదారులకు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను అందిస్తుంది. ఈనెల 29వ తేదీన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో రేషన్ కార్డు ప్రొసీడింగ్ పత్రాలను అందజేయబోతున్నట్లు పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చేరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాల తాసిల్దారులతో నూతన రేషన్ కార్డుల పంపిణీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల





జిన్నారం అమీన్పూర్ పటాన్చెరు రామచంద్రపురం మండలాల పరిధిలోని నూతన రేషన్ కార్డుల కోసం 9,414 దరఖాస్తులు లాగా అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించి నూతన రేషన్ కార్డులు పంపిణీ సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 74214 రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని తెలిపారు.

ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని తాసిల్దారులు,రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు నాయి కోటి రాజు, విజయ్ కుమార్, రాములు గౌడ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం

## 1,50,000 రూపాయల ఎల్ఓసి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే...



పటాన్ చేరు మేజర్ న్యూస్ : నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుంది అని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం లక్డరము గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం 1,50,000 మంజూర అయింది. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెహమాన్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రం ను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రతి కేసు త్వరితగతిన పూర్తి చేయాలి"

**నేరాలపై మెరుపు దర్యాప్తు చేయాలని ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశం**

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లాలో నెలవారీ క్రైమ్ రివ్యూ



సమావేశాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు.అతను మాట్లాడుతూ, "ప్రతి కేసును నాణ్యమైన దర్యాప్తుతో వేగంగా పూర్తి చేయాలి. ప్రజల న్యాయాన్ని ఆలస్యం చేయకుండా సమర్థవంతంగా సేవలందించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది," అని స్పష్టం చేశారు.

**లాంగ్ పెండింగ్ కేసులపై ప్రత్యేక ప్రణాళిక** ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు త్వరగా పొందాలి, నెంబర్ పెండింగ్ కేసుల్లో మెజిస్ట్రేట్లతో చర్చించి CC నంబర్లు తీసుకోవాలని సూచించారు.

**ఇన్వెస్టిగేషన్‌లో నైపుణ్యం పెంచాలి** అధికారులు ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని దర్యాప్తులో మెళకువలు నేర్చుకోవాలని ఎస్పీ సూచించారు. నేరస్థల ఆధారాలు, ఫింగర్ ప్రింట్లు, క్లూస్ టీం ఆధారాలు సకాలంలో సేకరించాలని పేర్కొన్నారు.

**సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు** ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్, డ్రగ్ దుర్వినియోగంపై స్కూళ్లు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్‌ల పక్కన, ప్రజలు 1930కు కాల్ చేయాలని లేదా cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు ఇవ్వాలని తెలియజేశారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు** రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, అక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ప్రతిరోజూ నిర్వహించాలని ఆదేశించారు.

**సిసి కెమెరాల ప్రాధాన్యతపై సూచనలు** ప్రతి మతస్థలంలో, కీలక ప్రదేశాల్లో కమ్యూనిటీ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, వీధికి మొహమాటంగా ఉన్న కెమెరాలను 'నేనుసైతం కెమెరాలు'గా జియో ట్యాగ్ చేయాలని సూచించారు.

**వాహనాలు చెక్ – డ్రైవర్లకు సూచనలు** అనంతరం ఎస్పీ పోలీస్ వాహనాలను పరిశీలించి, సకాలంలో సర్వీసింగ్, వాహనాలు కండిషన్‌లో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డీఎస్పీలు సత్యయ్య గౌడ్, ప్రభాకర్, సైదా నాయక్, వెంకట్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఐటీ సెల్ కిరణ్, కంట్రోల్ రూమ్ ప్రవీణ్ రెడ్డి, సైబర్ క్రైమ్ వేణుగోపాల్ రెడ్డి, ఇతర సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కలెక్టర్లు కీలకం

## కలెక్టర్లతో వీ.సీలో మంత్రులు స్పష్టీకరణ






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ పథకాల అమలు పురోగతిని సమీక్షించారు . సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ పి ప్రావీణ్య వీ.సీలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహాలలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై మంత్రులు సమీక్షిస్తూ, కలెక్టర్లకు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో వాటి అమలులో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్ల నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ, వారంలో ఒకరోజు అధికారులు హాస్టళ్లలో బస చేయాలని ఆదేశించారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించేలా చూడాలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.

హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.

మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్ల కు నిర్వాహణ తీరును పర్యవేక్షించడంపై పలు సూచనలు చేశారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రగతిని మంత్రులు సమీక్షిస్తూ, ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారునికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని అన్నారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోదైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డీఆర్డీఓ జ్యోతి , గృహనిర్మాణ శాఖ పి డి చలపతిరావు ,జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి ,పౌర సరఫరాల శాఖా జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ జలాశయంలో మునిగి వ్యక్తి మృతి





ములుగు మేజర్ న్యూస్:ములుగు మండల పరిధిలోని కొండా పోచమ్మ సాగర్ జలాశయంలో ఓ యువకుడు నీటిలో మునిగి మృతి చెందాడు. ఎస్సై విజయ్ కుమార్ వివరాల ప్రకారం హైదరాబాద్ రాజీవ్ గృహకల్ప చందానగర్ శేర్లింగంపల్లి నుంచి స్నేహితులతో కలసి వచ్చిన ఆరుగురు యువకులు మంగళవారం జలాశయానికి చేరుకొని సరదాగా స్నేహితులు కలిసి స్నానానికి దిగారు. ఈ క్రమంలో సరదాగా నీటిలో ఆడుకుంటుండగా, సాయి కృష్ణ అనే యువకుడు అకస్మాత్తుగా లోతైన నీటిలోకి వెళ్లి మునిగిపోయాడు. అతడిని కాపాడే ప్రయత్నాలు తన స్నేహితులు చేయగా విఫలమయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు అక్కడికి చేరుకొని ఘటనపై పరిశీలించి గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు . ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ కొండపోచమ్మ జలాశయం ఎక్కువ లోతుతో కూడుకొని ఉన్నందున ఎవరు కూడా జలాశయం వద్దకు వెళ్లకూడదని ఆయన అన్నారు. మీరు సరదాకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటే మిమ్మల్ని కన్నవారికి కన్నీళ్లు మిగిల్చిన వారవుతారని ఆయన హెచ్చరించారు.

## మేలగిరి పేట గ్రామంలో ఘనంగా బోనాల సంబరాలు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం మిలిగిరి పేట గ్రామంలో మంగళవారం నాడు ఘనంగా బోనాల పండుగ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ దేవతలు అందరికీ గ్రామ ప్రజలందరూ బోనాలతో ఉత్సాహంగా జరుపుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా గ్రామదేవతలైన ఊరడమ్మ పోచమ్మకు గ్రామ ప్రజలు బోనాలతో మొక్కులు తీసుకోవడం జరిగింది. తెలంగాణ ఆచారమైన ఈ పండుగ పోతురాజుల ఆటపాటలతో గ్రామ పురవీధుల నుండి గ్రామ ప్రజలు ఉత్సాహంగా సంతోషంగా బోనాల పండుగను జరుపుకోవడం జరిగింది. ఇందులో గ్రామంలోని పెద్దలు యువకులు మహిళలు అందరూ ఉత్సాహంగా బోనాల పండుగను జరుపుకున్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అందచేసిన .. ఎస్ ఐ రాజేష్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల కేంద్రానికి చెందిన గవ్వల నాగరాజు, గరుగుల సూర్యచంద్ర, రాజు,వెంకటాపూర్ (కె)గ్రామానికి చెందిన గోపరి నాగరాజు,(భూంపల్లి) మండలం వీరారెడ్డిపల్లె గ్రామానికి చెందిన రంగమైన రాజయ్య,నార్లాపూర్ గ్రామానికి చెందిన బదనకంటి పర్షరాములు,మొత్తం 5 గురు బాధితులు తమ మొబైల్ ఫోన్లు గత మూడు నెలల క్రితం పోగొట్టుకొగా బాధితులు నిజాంపేట పోలీసు స్టేషన్ ను సంప్రదించి ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ వెబ్సైటు ద్వారా ట్రాప్ చేసి బాధితులకు తమ మొబైల్ ఫోన్లను మంగళవారం అందించడం జరిగిందని ఎస్సై రాజేష్,పేర్కొన్నారు.

## పచ్చి రొట్టె ఎరువుల వాడకం చాలా ఉపయోగ దాయకం



రామాయంపేట మేజర్ న్యూస్ : వరి పొలం నాటుకునే రైతులు పచ్చి రొట్టె జీలుగు ఎరువులు వాడడం ద్వారా చాలా లాభాలు పొందవచ్చని నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చి రొట్ట చల్లిన 40 రోజుల తర్వాత పూత దశలో బాగా కలియ దున్నడం వలన కార్బోనా సేంద్రియ పదార్థం నత్రజని మరియు బాస్వరం వంటి పోషకాలు వరి పంటకు పుష్కలంగా లభిస్తాయని అలాగే బాగా మురిగిన ఎస్ ఎస్ వి సింగల్ సూపర్ ఫాస్ట్ ఎరువు చల్లుకుంటే ఇంకా మంచిది నత్రజని ఫిక్సింగ్ బ్యాక్టీరియా నైట్రోజన్ ఫిక్సిల్స్ భాఫెవిక్ కూడా లభిస్తుందని తద్వారా రసాయనకి ఎరువులు వాడడం తగ్గించుకోవచ్చని అధిక దిగుబడులను సాధించవచ్చు. ఈ సంవత్సరం మండలంలో 200 క్వింటాళ్ల జీలుగు విత్తనాలను రాయితీపై రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తదనగుణంగా దాదాపు 1458 ఎకరాలలో జీలుగు పంట రైతులు పండించారు.

## నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని నాయి బ్రాహ్మణుల సంఘం జేఏసీ నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు సమాజంలో ధర్మబద్ధ సేవలో శిక్షణ నియమాలు పాటిస్తూ సేవలు అందిస్తున్నారని అన్నారు. నాయి బ్రాహ్మణ కులవృత్తి పవిత్రత శరీర శుద్ధి నియమాలు ఆచార నిబద్ధత మంత్రం పట్ల అవగాహన కలిగిన వారే చేయాలని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సంఘం జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 31న చలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్

**- 411 యాక్టు సవరణ కొరకు విశ్వకర్మల హక్కుల కోసం రౌండ్ టేబుల్ సమావేశం - స్వర్ణకారుల వృత్తికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలి - కార్పొరేట్ జ్యువెలరీ షాపులకు దీటుగా స్వర్ణకారులు జీవనాధారం కొనసాగించాలి - ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహ చారి డిమాండ్**

కౌడిపల్లి మేజర్ న్యూస్: విశ్వకర్మల హక్కుల సాధన కోసం ఈనెల 31వ తేదీన గురువారం హైదరాబాదులోని ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహచారి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారం వృత్తి వ్యాపారం చేసుకుని జీవనాధారం పొందే విశ్వకర్మ స్వర్ణ కారులను, బంగారు వ్యాపారంలో ఉన్న ఇతరులను, అక్రమ దొంగ బంగారం కేసుల పేరుతో పోలీసుల వేధింపులు మానుకోవాలని 411 యాక్టులో సవరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ దొంగలు దొంగతనం చేసినట్లయితే ఆ యొక్క దొంగ ఆస్తులు జప్తు చేసి రికవరీ చేయాలని అన్నారు. ఆ దొంగను జీవితాంతం జైల్లో పెట్టాలని అప్పుడే దొంగకు సరైన శిక్ష పడడం జరుగుతుందని మళ్లీ ఎలాంటి దొంగతనాలు జరగకుండా పునరావృతం కాకుండా అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పుడు ఉన్న411 చట్టం దొంగకు శిక్ష లేకపోవడం వలన దొంగ దొరై తిరుగుతున్నాడని వాపోయాడు. అనేక కార్పొరేట్ షాపులు వచ్చి స్వర్ణాకారుల కులవృత్తులు నశించి దుకాణం కిరాయిలు, ఇంటి అద్దె, కిరాయిలు కట్టలేక పిల్లల ఫీజులు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు ఉద్యమం చేసి ఆత్మ బలిదానం చేసిన తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతచారి, మా విశ్వకర్మ జాతిబిడ్డే అతని ఆత్మ బలిదానంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత కూడా ప్రభుత్వం విశ్వకర్మలను గుర్తించిన పాపాన పోలే. అదలా ఉంటే మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని కులవృత్తులు నశించి పోవడానికి కారణమైన బ్రిటిష్ వాళ్ళ కంటే ప్రమాదకరమైన రాజస్థానీ వాళు మన రాష్ట్రాల్లోకి చొరబడి ఐజాక్ చేశారన్నారు. కిరాణా షాపుల్లో వాళ్లే, బట్టల షాపుల్లో వాళ్లే, కార్పెంటర్ షాపులు వాళ్ళవే, హార్డ్వేర్ షాపులు వాళ్ళవే, బంగారం షాపులు వాళ్ళవే, మొబైల్ షాపులు వాళ్ళవే, చెప్పుల షాపులు వాళ్ళవే, స్టీల్ సామాన్ షాపులు వాళ్ళవే, ఎలక్ట్రిక్ షాపుల్లో వాళ్లే, ఇలా అన్ని రకాల కుల వృత్తులలో చేరబడ్డారు. మరో ఉద్యమం తప్పదనిపిస్తోంది లోకల్ వ్యాపారస్తుల జేఏసీ ఏర్పాటు చేసుకోకపోతే, మన వృత్తులు దెబ్బతినకుండా మన హక్కుల కోసం పోరాటం చేయకపోతే మనతో సన్నిహితంగా ఉన్న కొంత మంది పెద్దమనుషులు, నాయకులు,మనలోనే ఉంటూ మన ఎదుగుదల చూసి




ఓర్వలేక, ఇతర రాష్ట్రాల వారిని, మార్వాడి వాళ్లని, పిలిపించి వాళ్లతో చేతులు కలిపి వాళ్ళు ఇచ్చే నెల నెల మామూళ్లకు ఆశపడి మన రాష్ట్రాల్లోకి చొరబడేలా చేస్తున్నారన్నారు. అలాంటి వాళ్లకు ప్రజలంతా ఒకటై సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న 411 యాక్టును ప్రభుత్వం వెంటనే సవరణ చేసి స్వర్ణకారులకు వెండి బంగారం వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాలని అన్నారు.

కార్పొరేట్ మార్వాడి షాపులకు దీటుగా స్వర్ణకారులు బంగారం దుకాణాలను నడిపించుకోవాలి.

రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న జువెలరీ, మార్వాడి షాపులకు దీటుగా స్వర్ణకారులు తమ దుకాణాలను నడిపించుకోని జీవనాధారం పొందాలంటే రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి స్వర్ణకారులకి 20 లక్షల నుండి 50 లక్షలు వరకు పావలా వడ్డీకి బ్యాంకు ద్వారా రుణాలు అందించాలని తెలిపారు.

వెనుకబడిన కార్పెంటర్ వృత్తిదారులకు పావలా వడ్డీకి బ్యాంకు రుణాలు అందించి ఆదుకోవాలి. అదేవిధంగా వెనుకబడిన వడ్రంగి కార్పెంటర్ వృత్తిదారులకు పావలా వడ్డీకి బ్యాంకు నుండి రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్మెంట్ జడ్జీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘాల నాయకులు, ఉద్యమకారులు, విశ్వకర్మ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొనున్నారని తెలిపారు.

# రాయికోడ్ మండలంలోని 200 కోట్లతో అభివృద్ధి పనులు : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని వివిధ గ్రామాలలోని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో రాయికోడ్ మండలంలో 200 పైచిలుకు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య స్పష్టం చేశారు. మంగళవారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లోని ఎస్ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో,పలువురు కాంగ్రెస్ నాయకుల తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోని రాయికోడ్ మండలానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ అత్యధికంగా 200 కోట్ల పైచిలుకు నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. సింగీతం నుండి కోడూర్, తాటిపల్లి నుండి మక్త క్యాసారం వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి 42 కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు బుదేరా నుండి సిరూర్ డబుల్ రోడ్డు నిర్మాణానికి 70 కోట్లు,పింప్పడ్ పల్లి నుండి రాయికోడ్ కు ఫార్మేషన్ మెటల్ రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు, యూసుఫ్ పూర్ నుండి ధర్మపురు, రాయికోడ్ నుండి ధర్మాపూర్ ధర్మపురి నుండి అల్లాపూర్ అల్లాపూర్ నుండి శంషుద్దీన్ పూర్ రోడ్ల నిర్మాణానికి నాలుగు కోట్ల 60 లక్షలు, రాయికోడ్ చౌరస్తాలో నాలుగు లైన్ల సిసి రోడ్డు నిర్మాణానికి 12 కోట్ల 70 లక్షలు నిధులు మంజూరైనట్లు చెప్పారు. బొగులంపల్లి ఎత్తిపోతల పథకం అదనంగా పైపులై నిర్మాణానికి 80 మంజూరు కాగా రాయికోడ్ లోని అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధుల నుండి 40 లక్షలు 10 లక్షల తో కాంపౌండ్, వాల్ కోటి రూపాయలతో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా కేజీబీవీ వద్ద అడిషనల్ క్లాస్ రూమ్స్, డైనింగ్ హాల్స్, నిర్మాణానికి నిధులు మంజూరు ఐనట్లు చెప్పారు. అల్లాపూర్ చౌరస్తాలో మార్కెట్ కమిటీ గోదాం నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు, ధర్మపుర రోడ్డు నిర్మాణానికి 2.47 కోట్లు, పాముపాడు రోడ్డు నిర్మాణానికి 4.23 కోట్లు, మండలంలో (ఏ టి సి) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి 47 కోట్లు,మండలంలోని అన్ని పాఠశాలలో సిసి రోడ్ల నిర్మాణానికి కోటి 22 లక్షల నిధులు మంజూరయ్యాయి అన్నారు ప్రతిపాదనలు పంపినట్లు లైబ్రరీ నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. మంత్రి సహకారంతో మండలంలో మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహించేందుకు కృషి చేయానునట్లు చెప్పారు ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు మండలం నుండి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క పని కూడా చేయలేదని 18 నెలల కాంగ్రెస్ పాలనలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం చాలా అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్ నాయకులు బసవరాజ్ పాటిల్ కేదార్నాథ్ పాటిల్ వీరభద్రేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ మాజీ వైస్ చైర్మన్ మహంకాళి యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ సతీష్ కుమార్ జీ విటల్ ఎండి రఫీక్ వై మోహన్ నజీర్ రాజు గౌడ్ భీమయ్య బాస్కెట్ పటేల్ విలాస్ రెడ్డి బసంత్రావు నర్సింలు డాక్టర్ వెంకటేశం బాబు కుమార్ ఎం అశోక్ మల్లేశం లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు వెల్టూరు గ్రామంలో లబ్ధిదారులు పెంటయ్య 43 వేల 5 వందల రూపాయలు, ఈశ్వరయ్య 26 వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. చింత ప్రభాకర్ పేదల పెన్నిధి అని, చింత ప్రభాకర్ చేతులమీదుగా సీఎంఆర్అఫ్ చెక్కులు కోట్ల రూపాయల లో పంపిణీ చేయడం జరిగింది అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు చింత ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ యాదమ్మ కృష్ణ, సత్యనారాయణ, పాండు, సురేష్ ,చోటు, దేవయ్య, సుందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్టీసీ డిపోలలో మహాలక్ష్మి పథకం సంబరాలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లాలోని మూడు ఆర్టీసీ ఈ డిపోలలో మహాలక్ష్మి పథకం సంబరాలు బుధవారం నిర్వహిస్తున్నట్లు మెదక్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయభాస్కర్ ఒక ప్రకటనలు తెలిపారు. మహాలక్ష్మి పథకం లో భాగంగా సంగారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు ఆర్టీసీ లో 3.49 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని ఆయన తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణ విలువ రూ186 కోట్ల రూపాయల విలువ ఉంటుందని ఆయన తెలిపారు. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2023 డిసెంబర్ 9వ తేదీ నుండి విజయవంతంగా అమలవుతోందని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని సంగారెడ్డి, నారాయణఖేడ్ జహీరాబాద్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మెదక్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయ భాస్కర్ తెలిపారు.

# ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

**-ఎస్సై బి.సౌజన్య**





బెజ్జంకి,మేజర్ న్యూస్ : ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని ఎస్సై బి.సౌజన్య అన్నారు. బెజ్జంకి-క్రాసింగ్ వెళ్లే దారిలో ఎస్సై బోయిని సౌజన్య ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాల ధ్రువపత్రాలు,డ్రైవింగ్ లైసెన్లను పరిశీలించారు. సంబంధిత పత్రాలు లేని వాహనదారులకు చలానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై సౌజన్య మాట్లాడుతూ ప్రతి వాహనదారు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్,రిజిస్ట్రేషన్ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని,డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాలతో పాటు జైలు శిక్ష ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏఎస్ఐ శంకర్ రావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పట్ల బట్టబయలైన బిజెపి విధానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు మాటల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్ల పట్ల బీజేపీకి ఉన్న విధానం బట్టబయలు అయిందని బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు అన్నారు. చేతులు దులుపుకునే చట్టం బీసీలకు వద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం బషీర్బాగ్లో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్, రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య తో కలిసి చిరంజీవులు మాట్లాడారు. 42% బీసీల రిజర్వేషన్ విషయంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల వైఖరిని ఎండగడుతున్నామన్నారు. కోర్టులో నిలవదు అంటున్న కాంగ్రెస్ నేతలు ముందు చట్టం చేయాలని ,తర్వాత కోర్టులో చూసుకుందామని అన్నారు.9వ షెడ్యూల్లో పెట్టిన ఏ బిల్లును సుప్రీంకోర్టు కొట్టి వేయలేదని విషయం తెలుసుకోవాలన్నారు. అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపిన బిజెపి, ప్రస్తుతం రిజర్వేషన్లపై ద్వంద వైఖరి పాటించడం తగదన్నారు. గుజరాత్ లో సైతం ముస్లింలకు ఓబీసీ రిజర్వేషన్లు ఇస్తున్నారని తెలిపారు. బీసీల ఓట్లతో అధికారంలోకి ఇచ్చిన కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. ఈ బిల్లుపై ఇంతవరకు ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం గాని, ప్రధానితో చర్చించడం గాని కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని తెలిపారు. వచ్చే ఆగస్టు 8 ,9 లలో ఢిల్లీలో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో స్పందించిన విధంగానే బీసీల రిజర్వేషన్ బిల్లుపై కూడా స్పందించాలన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లుపై చర్చించి 90 షెడ్యూల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ.. బీసీల రిజర్వేషన్లపై అగ్రకుల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. గత బిఆర్ఎస్ సైతం బీసీలను గౌరవించలేదని చెప్పారు. 9వ షెడ్యూల్లో చేర్చడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాల్లో చిత్తశుద్ధి లేదని తెలిపారు. తమిళనాడులో 1994 నుంచి 69% రిజర్వేషన్లు అమలవుతున్న విషయం బిజెపి ప్రభుత్వానికి తెలియదా అని విమర్శించారు. బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అపరిపక్వ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. దమ్ముంటే బీసీ మేధావులతో చర్చకు రావాలని సవాలు విసిరారు. ఈ సమావేశంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఫోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు, ఐలి వెంకన్న గౌడ్, కె.వి గౌడ్, చెన్నా శ్రీకాంత్, కిరణ్ కుమార్ గౌడ్ ,శివ ముదిరాజ్, షామీర్పేట రాజేష్, దుర్గయ్య గౌడ్, ఎర్ర మాధ వెంకన్న, వేణు ,బైరు శేఖర్, కొండల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కలుషిత మంచినీటి నివావరణ కోసం ప్రత్యేక కృషి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కలుషిత మంచినీటి నివావరణ కోసం ప్రత్యేక కృషి చేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ లోని స్థానిక వాసులు కలుషిత నీటి సమస్యపై కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి కలుషిత తాగునీటి సమస్యను పరిష్కరించారు. అనంతరం నెహ్రూనగర్, ప్రశాంతినగర్ కాలనీవాసులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు. దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. దీన్ని అదిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్‌లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. అనంతరం రోడ్డుకు అడ్డుగా ఉన్న విధ్యుత్ స్థంబాలను తొలగించమని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశించారు. రోడ్డు వెడల్పు కొరకు అడ్డుగా ఉన్న అరుగులను, ర్యాంపులను తొలగించాలని రోడ్డు వెడల్పు కొరకు స్థానికవాసులు సహకరించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిఈ నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, శ్రీకాంత్ దేవులపల్లి, నర్సింహా రెడ్డి, ప్రభాకర్, మహేందర్ సింగ్, రేణు, దస్తగిరి, స్వామి, మహేష్, ప్రభాకర్, మల్లేష్, విజయ్, శ్రీశైలం, కుమార్, అశోక్, వంశీ, సాయి, చంటి మహిళలు స్వర్ణ, కాంత కుమారి, ప్రసన్న, పుష్ప, రాజమణి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోల పర్మిట్‌లలో వందల కోట్ల కుంభకోణం

## • దీనిపై సిబిసిఐడి విచారణ చేయించాలి • మహమూద్ హుస్సేన్ మక్కి డిమాండ్



చార్మినార్, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం జి ఓ నెంబర్ 263,ప్రకారం జారీ చేసిన ఆటో పర్మిట్ ల వందల కోట్ల కుంభకోణం పై తెలంగాణ ప్రభుత్వం సి బి సి ఐ డి తో విచారణ చేసి భాద్యులైన అధికారుల పై షో రూమ్ ల యజమానుల పై కఠిన చర్యలు తీసుకోవాలని సిటీ ఆటో మోటర్ క్యాబ్ వెల్ఫేర్ సొసైటీ, త్రీ వీలర్స్ ఆటో డ్రైవర్స్ యూనియన్ ల అధ్యక్షుడు మహమూద్ హుస్సేన్ మక్కి అన్నారు, మంగళవారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ తమ యూనియన్ ల ఆధ్వర్యంలో పోరాటాల ఫలితం ప్రభుత్వం జి ఓ నెంబర్ 263,ప్రకారం ఆటో పర్మిట్ లు జారీ చేసిందని ఆటో పర్మిట్ల ఆన్ లైన్ భాద్యత మాత్రం ఆటో షో రూమ్ లకు అప్పగించడంతో ఫైనాన్సర్లు దళారులు తమకు సంప్రదించిన ఆటో డ్రైవర్ల వారికీ ఆటో షో రూమ్ కు వెళ్లి ఆన్ లైన్చేస్తున్నారని ఆటో షో రూమ్ యజమానులతో కుమ్మక్కై , పేద డ్రైవర్లకు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు,పేద డ్రైవర్ లు ఆటో పర్మిట్ ల కోసం షో రూమ్ లకు వెళితే అక్కడ ఉంచిన ఓ డబ్బా లో దరఖాస్తు వేసి పోవాలని ఆదేశిస్తున్నారని,డబ్బా లో వేసినపేద డ్రైవర్ లకు ఆన్ లైన్ చేయడం లేదన్నారు,దళారులు ఫైనాన్సర్ల ద్వారా వెళ్లిన వారికే ఆన్ లైన్ చేసి న వారికే ఆటోలు వస్తున్నాయన్నారు, ఆటోలు మంజూరు అయినా వారికీ దళారులు ఫైనాన్సర్లు,ఆటో ధర 2.60,లక్షలు ఉంటే ధర 3.20లక్షలకు విక్రయిస్తూ అందిన కాడికి దండుకుంటున్నరన్నారు, తెలంగాణ ప్రభుత్వం రవాణా శాఖ మంత్రి కమిషనర్ వెంటనే ఆటో పర్మిట్ ల వందల కోట్ల కుంభకోణం పై సీబీసీఐ డి తో విచారణ చేయాలనీ భాద్యులైన అధికారులకు షో రూమ్ లా యజమానుల పై కఠిన చర్యలు తీసుకోని షో రూమ్ లలో దరఖాస్తు చేసిన అర్హులైన పేద డ్రైవర్లకు న్యాయం చేయాలనీ లేని యెడల దరఖాస్తు చేసుకున్న ఆటో డ్రైవర్ లతో కలసి రవాణా శాఖ మంత్రి, కమిషనర్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టుతామని హెచ్చరించారు, ఈ కుంభకోణంపై విచారణ చేయించకపోతే సీఎం ఇంటిని కూడా ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు

## అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్, రావి నారాయణ రెడ్డి నగర్, గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని గాలిపోచమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిఎచ్ బుచ్చిరెడ్డి, నర్సింహా, డాన్ శ్రీను, గణపతి రాయుడు, రాజు, రావు రమేష్, శ్రీకాంత్, జి.వి రమేష్, శివ, సి. శంకర్, ఎస్. ఎల్లయ్య, లక్ష్మయ్య, పద్మా, అంజమ్మ, యం.లక్ష్మి, గాలిపోచమ్మ బస్తీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ బిజెపి నాయకులకు తన అత్మకథ పుస్తకాలను అందచేసిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



సీతాఫలమండి మేజర్ న్యూస్: హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ స్వీయ జీవిత చరిత్ర ప్రజల కథే నా అత్మకథ పుస్తకాలను సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులకు మంగళవారం రోజు అందజేసారు. బండారు దత్తాత్రేయ జీవితం మాకందరికీ ఎంతో ఆదర్శనీయమని సికింద్రాబాద్ కంటెస్టెంట్ బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి తెలిపారు. ప్రజల కోసం దత్తాత్రేయ నిరంతరం పాటు పడతాడని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పేద ప్రజలకు అందించిన ఘనత దత్తాత్రేయ దని మేకల సారంగపాణి తెలిపారు. మంగళవారం రోజున బండారు దత్తాత్రేయ స్వహస్తాలతో ఈ పుస్తాకాలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.వి.వి సత్యనారాయణ,కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్షకిరణ్, సీనియర్ నాయకులు కన్నాబిరం, కొమురయ్య, అంబాల రాజేశ్వర్‌రావు, హనుమంతు ముదిరాజు, రాము వర్మ, రాజేష్ ముదిరాజు, ఓం ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లును దర్శించుకున్నా (గౌడ సంఘం ముఖ్యులు) బాలరాజ్ గౌడ్, చందర్ (హనుమాన్ దేవాలయం చైర్మన్)



కట్టమైసమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లును దర్శించుకున్నా (గౌడ సంఘం ముఖ్యులు) బాలరాజ్ గౌడ్, చందర్ (హనుమాన్ దేవాలయం చేర్మెన్)బోనాల పండుగ సందర్భంగా సోమవారం రోజున చిలకలగూడ లోని చారిత్రాత్మకమైన శ్రీ కట్టమైసమ్మ, నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకున్న నామాలగుండా (వీరాంజనేయ స్వామి) చైర్మన్ చందర్ మరియు గౌడ్ సంఘం ముఖ్యులు బాలరాజ్ గౌడ్‌లను ఆలయ దేవాలయ ధర్మలయ శాఖ అధికారి వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం వారిని పురోహితులు ఇరువురికి అశిర్వచనం చేసారు.

# మంజూరైన రేషన్ కార్డు ప్రొసీడింగ్ లను అందజేత

**: రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన,శిక్షణ,గనుల శాఖా మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి**

- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు
- ఈ నెల నుండే సన్న బియ్యం
- నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలి
- ప్రజల అవసరాన్ని బట్టి పంపిణీ జరుగుతుంది
- లబ్ధి దారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి
- ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు
- నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాము
- రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల నూతన రేషన్ కార్డులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల నూతన రేషన్ కార్డులను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన,శిక్షణ, గనుల శాఖా మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి స్పష్టం చేశారు.మంగళ వారం రోజున కలెక్టరేట్ లో సిద్ది పేట శాసన సభ నియోజక వర్గ పరిధిలోని సిద్ధిపేట అర్బన్,గజ్వేల్ శాసన సభ నియోజక వర్గం పరిధిలోని కొండపాక మండలాలకు చెందిన లబ్ది దారులకు కొత్త రేషన్ కార్డు మంజూరు ప్రొసిడీంగులను స్థానిక శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం తో పాటు అన్ని రకాల పథకాలను పొందేందుకు అర్హత ఉంటుందన్నారు. ప్రభుత్వ హామీ మేరకు రేషన్ కార్డు ఉన్నవారికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు.

ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎవరు ఊహించలేదన్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేపట్టిందన్నారు.



9 వేల కోట్ల రూపాయలను సన్నబియ్యం పంపిణికి రాష్ట్ర వ్యాప్తంగా ఖర్చు చేస్తుందన్నారు.గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు చాలామంది లబ్ధిదారులు వండుకొని తినకుండా అమ్మేవారన్నారు. కానీ ఇప్పుడు ప్రజలు ప్రభుత్వం సరఫరా చేసే సన్నబియ్యాన్ని సంతోషంగా తింటున్నారన్నారు.నాణ్యమైన సన్న బియ్యం సరఫరా అయ్యేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన




హామీలను ప్రజా పాలన ద్వారా నెరవేరుస్తున్నామని స్పష్టం చేశారు.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయల వరకు పెంపు, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి హామీలను అమలు చేయడం జరిగిందని అన్నారు. నాణ్యమైన విద్యను నిరుపేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టామన్నారు.1970 సంవత్సరాల్లో ఇందిరమ్మ బీద ప్రజలకు అసైన్ భూములను పంపిణీ చేసిందన్నారు.ఇండ్లను నిర్మించి ఇచ్చారని, వారి స్ఫూర్తితో 12 సంవత్సరాల క్రితం కూడా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చామన్నారు.

ప్రతి నియోజకవర్గంనకు 3500 ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామన్నారు. వాటిని మరింత పెంచడానికి ముఖ్యమంత్రి ని కోరడం జరిగిందన్నారు.లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు.400 నుండి 600 చదరపు అడుగుల్లో మాత్రమే నిర్మించుకుంటే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు.

ఇండ్లు కట్టుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ముందస్తు రుణాలను అందిస్తున్నామన్నారు.

బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు లక్ష రూపాయలు అందించడం జరిగిందనీ తెలిపారు.రేషన్ కార్డుల పంపిన నిరంతర ప్రక్రియని స్థానిక శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు.






ప్రజల అవసరాలను బట్టి పంపిణి జరుగుతుందన్నారు.

కొత్తగా కార్డులను పొందిన వారికీ ఈ నెల నుంచే సన్నబియ్యం పంపిణీ చేయాలని అన్నారు.రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యంలో నూకలు ఎక్కువగా ఉండి అన్నం ముద్దగా అవుతుందని ఆరోపణలు వస్తున్నాయని నాణ్యమైన బియ్యం సరఫరా చేసేలా ప్రభుత్వం పర్యవేక్షించాలని సూచించారు.జిల్లా అభివృద్ధికి మంత్రి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య,జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ,అబ్దుల్ హమీద్,జిల్లా పౌర సరఫరా ల అధికారి తనూజ,ఆయా మండలాల తహసీల్దారులు పాల్గొన్నారు.




# ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వస్తే

**చట్ట ప్రకారం చర్యలు తప్పవు**

**: పోలీస్ కమీషనర్.....అనురాధ**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ట్రాక్టర్‌లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు,సీసీ రోడ్లపై నడిపడం వల్ల రోడ్లు డ్యామేజి అవుతాయాని అలా ట్రాక్టర్‌లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు, సీసీ రోడ్లపై నడిపే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ అనురాధ మంగళ వారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరిగైన సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్‌ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ద్వంసం అవుతున్నాయని అన్నారు. ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్ళేటప్పుడు ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో రోడ్డుపై నడపవద్దని అలా నడపడం వల్ల రోడ్డు డ్యామేజై రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ట్రాక్టర్ యజమానులు బాధ్యతాయుతంగా నడుచుకొని ట్రాక్టర్ ట్రాలీలలో క్రేజ్ వీల్స్ తీసుకొని వెళ్లి వ్యవసాయ పనులు చేసుకోవాలని సూచించారు.

# అర్హులైన వారి ఇండ్లను రద్దు చేయడం తగదు



మేజర్ న్యూస్, నంగునూరు: అర్హులైన వారికి మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ళను బీజేపీ కార్యకర్తలనే కారణంతో కాంగ్రెస్ నాయకులు రద్దు చేయించారని బీజేపీ నాయకులు విమర్శించారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకటరాంరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యకుడు పరకాల తిరుపతి రెడ్డి, బీజేపీ నాయకులు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి, జీడిపల్లి రజనీకర్ రెడ్డి, తుపాకుల నరేశ్, రాంరెడ్డి, కోల సతీశ్ మంగళవారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలు కమీషన్లు ఇవ్వరనే కారణంతో మంజూరు ఆయన ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ నాయకులు రద్దు చేయించారని విమర్శించారు. నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో బిజెపి కార్యకర్తలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను రద్దు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలు అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదన్నారు. వెంటనే అర్హులైన బీజేపీ కార్యకర్తలకు మంజూరైన ఇండ్లను రద్దు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# ఫైర్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన

**అగ్నిమాపక సిఐ నాగేంద్ర**

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు బాలాజీ నగర్ లో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు కేటాయించిన సర్వే సంఖ్య 284/1 స్థలాన్ని గుండ్ల భార్గవ్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అగ్నిమాపక శాఖ సిఐ నాగేంద్ర సోమవారం ఫైర్ స్టేషన్ స్థలం పరిశీలించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... స్థలంలో త్వరలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు అన్ని విధాల చర్యలు తీసుకునేలా నివేదికలను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.మున్సిపల్ కమిషనర్ కిషన్ స్థలాన్ని సర్వే చేయించాలని రెవెన్యూ అధికారులకు లేఖ రాయాలన్నారు. పారిశ్రామికవాడలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు తగువిధంగా చర్యలు తీసుకోనున్నట్లు అధికారి వెల్లడించారు.